నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శనివారం 9 డిసెంబర్ 2023 SATURDAY, DECEMBER 9, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 8 PAGES



సిరిసిల్ల బైపాస్‌లోని తంగళ్లపల్లి వంతెనపై దట్టమైన పొగమంచు

..మధ్యపేజీలో

## ఇగమే ఇగం

### కొనసాగుతున్న తుఫాన్ ఎఫెక్ట్

- వెంటాడుతున్న మిగ్‌జాం
- ఉమ్మడి జిల్లాపై ప్రభావం
- పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- పెరిగిన చలి తీవ్రత
- ఉదయం తొమ్మిది గంటల వరకు దట్టమైన పొగమంచు
- రోజంతా ఈదురు గాలులు
- వణుకుతున్న జిల్లావాసులు

మిగ్‌జాం తుఫాన్ భయపెడుతున్నది. నాలుగు రోజులుగా ఒకటే ఇగం పెడుతున్నది. పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడం, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువ నమోదవుతుండడంతో చలి పులి మరింత భయపెడుతున్నది. ఉదయం తొమ్మిది గంటల వరకు కూడా పొగ మంచు కమ్ముకుంటున్నది. దీనికి తోడు ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల పవనాలతో మరింత వణుకు పుడుతున్నది. మరోవైపు రోజంతా ఈదురు గాలులు వీస్తుండడంతో జనం బయటికి రావాలంటేనే జంకుతున్నది. సాయంత్రమైతే గజగజ వణుకుతున్నది.

- కరీంనగర్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ)

## ఆర్టీసీ బస్సుల్లో నేటి నుంచి ఫ్రీ జర్నీ





- పల్లెవెలుగు, మినీ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లో మహిళలకు ఉచితం
- రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించే అవకాశం
- గుర్తింపు పత్రం తప్పనిసరి
- కరీంనగర్ ఆర్‌ఎం సుచరిత

.. 2లో

## ఆశల సేద్యానికి రెడీ



| కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో యాసంగి సాగు అంచనా | | | |
|---|---|---|---|
| జిల్లా | అంచనా(ఎకరాల్లో) | వరి (ఎకరాల్లో) | ఇతర పంటలు |
| కరీంనగర్ | 3,00,178 | 2.68లక్షలు | 32,178 |
| జగిత్యాల | 3,50,000 | 3,03,000 | 47,000 |
| పెద్దపల్లి | 2.18 లక్షలు | 2,05,322 | 12,678 |
| రాజన్న సిరిసిల్ల | 1.83 లక్షలు | 1,73,100 | 9900 |
| మొత్తం | 10,51,178 | 9,49,422 | 1,01,756 |



- ఉమ్మడి జిల్లాలో యాసంగి ప్రణాళిక సిద్ధం
- ఈ సీజన్‌లో 10,51,178 లక్షల ఎకరాల సాగు లక్ష్యం
- మొత్తంగా వరిదే పైచేయి
- 9,49,422 లక్షల ఎకరాల్లో వేస్తారని అంచనా
- ఇప్పటికే చాలాచోట్ల వరి నార్లు పోసిన రైతులు
- అందుబాటులో ఎరువుల నిల్వలు, విత్తనాలు

..మధ్యపేజీలో

*యాసంగి యాక్షన్ ప్లాన్ సిద్ధమైంది. ఈ యేడు ఆశించిన స్థాయిలో వర్షాలు పడడంతో చెరువులు, కుంటలు నిండుకుండలుగా మారగా, సాగు పండుగ కాబోతున్నది. ఈసారి 10,51,178 ఎకరాల్లో వివిధ పంటలు వేస్తారని వ్యవసాయ యంత్రాంగం అంచనా వేసింది. గత యాసంగితో పోలిస్తే ఇప్పుడు కొద్దిగా పెరిగింది. అందులో అత్యధికంగా 9,49,422 ఎకరాల్లో వరి సాగుచేసే అవకాశముందని, మిగతా విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు వేస్తారని లెక్కగట్టింది. ఇప్పటికే చాలా చోట్ల రైతాంగం వరినార్లు పోయగా, వందలాది ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేస్తున్నది. మరోవైపు రైతులకు కావాల్సిన పలు రకాల విత్తనాలను యంత్రాంగం అందుబాటులో ఉంచింది. మిగిలినవి తెప్పించే పనిలో నిమగ్నమైంది.*

*- రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ)*

## నల్లనేలలో 'గుర్తింపు' పోరు



- ఈ నెల 27న సింగరేణి ఎన్నికలు
- పోటీలో 13 కార్మిక సంఘాలు
- 11 డివిజన్లలో 39,832 మంది కార్మికులు
- నాలుగు సార్లు ఏఐటీయూసీకి, రెండు సార్లు టీబీజీకేఎస్‌కు గుర్తింపు హోదా
- టీబీజీకేఎస్ నేతలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిశానిర్దేశం
- సంస్థను కాపాడిన సంఘాన్ని గెలిపించుకోవాలని కార్మికులకు పిలుపు

.. 7లో



## గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి

- టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు
- ఆర్జీ-1, 2, 3 ఏరియాల ముఖ్య నాయకులతో సమావేశం

## ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి

- రెండోసారి గెలిపించిన జగిత్యాల ప్రజలకు రుణపడి ఉంటా
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



.. 8లో

## పుంజుకుంటున్న రిజిస్ట్రేషన్లు

- ఎన్నికలతో ఇన్నాళ్లూ మందగించిన భూ కొనుగోళ్లు
- 4న ముగిసిన ఎలక్షన్ కోడ్
- సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు క్రయవిక్రయదారుల తాకిడి

..మధ్యపేజీలో



## శుభకార్యానికి వెళ్లొస్తూ మృత్యు ఒడికి

.. 2లో

- అదుపుతప్పి కరెంట్ స్తంభాన్ని ఢీకొన్న బైక్
- అక్కడికక్కడే యువకుడు దుర్మరణం
- ధర్మారంలో ఘటన.. కొనరావుపేటలో విషాదం